Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 65

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 6-6-1959

THE ANDHRA PATRIKA - MADRAS

4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!

మీ ఆరోగ్యమునకు
ఉచిత సలహా
సంప్రతించండి:
ఉత్తర్ ఆయుర్వేద
ఆస్కా (ఒరిస్సా)
(ఒక సహకార సంస్థ)

బొంబాయిలో గంధకం గిడ్డంగి పేలి అనేకమందికి ప్రాణాపాయం

మిగులు జిల్లాలతో లక్ష టన్నుల బియ్యం సేకరణ

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

పారిశ్రామిక నగరాలలో ధరలు పెరగకుండా చర్య

హైదరాబాదు, జూన్ 4: మిగులు జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలలో ఖరీఫ్ పంటనుండి లక్షటన్నుల బియ్యాన్ని సేకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ బియ్యాన్ని లోటు ప్రాంతాలకు అవసరాన్నిబట్టి చౌక దుకాణాలద్వారా సరఫరా చేస్తారు.

పిలియంతివరకూ "అక్కు ళ్ల" నే పేరిస్తారు. అయితే మిగతా రెండో రకాలనుకూడా కొనేందుకు సివిల్ సప్లయిస్ కమిషనరుకు అధికారం ఇచ్చారు. రెండోరకం ధాన్యాలుకూడా తగినంతగా లభ్యంకాకపోతే, మణుగు కు 17-8-0 వంతున కేంద్రప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠధరలు గల "సన్న కుసుమ"వంటి రకాలను కొనేందుకు కమిషనర్‌కు అధికారం ఇచ్చారు.

ప్రస్తుతానికి హైదరాబాదు, సికింద్రాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు పట్టణాలలో చౌక దుకాణాలను నెలకొల్పాలనికూడా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సేకరణ ధాన్యం రూపంలోను, బియ్యం రూపంలోను ఉంటుంది. 1958 ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల ఉత్పత్తి వ్యవసరించి లైసెన్సులుగల మిల్లర్లనుండి, వర్తకులనుండి ఈ సేకరణ జరుగుతుంది. అవసరమైన బియ్యాన్ని ఇతరులనుండి సేకరించగల సమర్థకం ఉంటే, తగులు ప్రాంతాలలోని చిన్నమిల్లులను, వర్తకులను ఈ సేకరణనుండి కమిషనరు మినహాయించవచ్చు. ఒక వర్తకునివద్ద ఎంత సేకరించవలసిందీ ఆరడు చేసే అమ్మకాన్నిబట్టి సివిల్ సప్లయిస్ కమిషనర్ నిర్ణయిస్తాడు.

ధరల నిర్ణయం

ఆహారధాన్యాల కొనగోలు అధికారులు నిర్ణయించిన ధరలనుబట్టి ఈ సేకరణపాగుతుంది. అయితే ఈ ధరలు ప్రస్తుతపరిస్థితిలోనూ 1959 బియ్యం,ధాన్యం (ఆంధ్రప్రదేశ్) ధరలకు బ్రోల్ ఉత్పత్తి ననుసరించిన భారతప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించవు. అమ్మకానికి బియ్యం, లేదా ధాన్యం నాణ్యం నిర్ణీత ప్రమాణానికి తక్కువయితే, ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం విక్రేతలు తగ్గిస్తారు.

పెద్ద వ్యవసాయదారులు తమ ధాన్యం కంటలో కొంతభాగాన్ని అమ్మవచ్చు. అయితే ఈ ధాన్యాన్ని నిర్ణీత మిల్లులకు ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసి ఉంది.

పారిశ్రామిక నగర ప్రాంతాలలో, ఆహారధాన్యాల ధరలను పెరగకుండా, స్థిరీకరణ చేయడమే ఈ సేకరణ లక్ష్యం. ఈ ప్రాంతాలలోని అమ్మకం ధరలు ప్రభుత్వ నిర్ణీతధరలను మించి మణుగు రూపాయి అయినప్పుడు, అక్కడ చౌకదుకాణాలద్వారా ఈ సేకరించిన ధాన్యాలను విడుదలచేస్తారు.

మూడంతస్తుల మేడలు 2 నేలమట్టం: ఒకకుటుంబంకుటుంబంసజీవసమాధి

ఇప్పటికి 11 శవాల ఆచూకీ: ఇంకా కొందరు

అదృశ్యమైనట్లు అనుమానం

బొంబాయి, జూన్ 5: మధ్య బొంబాయిలో మసీద్ బందర్ ప్రాంతంలో గంధకాన్ని నిల్వచేసిన గిడ్డంగిలో పేలుడు జరగడంవల్ల, ఆ గిడ్డంగి కూలి, అందులో పై అంతస్తులో నివశిస్తున్న ఒక కుటుంబం సజీవ సమాధిని పొందినట్లయి, ప్రాణాలుకోల్పోయింది. ఈ కుటుంబంలో 11 మంది దాకా మనుష్యులు వున్నట్లు తెలుస్తోంది. 11 గురి శవాలు బయటకు తీశారు. కన్పించకుండా పోయిన మరికొందరికోసం శిథిలాలలో వెతుకుతున్నారు.

ఈ పేలుడు ఫలితంగా రెండు పాతమేడలు రెండేసి అంతస్తులువున్నవి కూలిపోయినాయి. ఈ భవనాలలో నివశిస్తున్నవాళ్ళంతా సురక్షితంగావున్నదీ లేనిది, ఇంకా తెలియడంలేదు. వారికోసం వెతుకుతున్నారు.

ఈ పేలుడువల్ల లేచినమంటలను ఆర్పడానికి 15 ఫైర్ ఇంజన్లువచ్చాయి. 150 మంది అగ్నిమాపకదళం మనుష్యులు పనిచేశారు. మంటలను చల్లార్చేందుకు 2 గంటలు పైన పట్టింది.

తెల్లవారుఝామున ఒంటిగంటకే ఈ గిడ్డంగిలో నిప్పు అంటుకుంది. దీన్ని ఆర్పడంకోసం మొదటి ఫైర్ ఇంజన్ వచ్చేసరికే, మంటలు చెలరేగి, చుట్టుపక్కలవున్న కొట్టుపుర ఇళ్ళనిమీదకు లోనూ, గిడ్డంగిలో పేలుడు జరిగింది. దానితో ఆ ప్రాంతం అంతా భూకంపం వచ్చినట్లు కదిలిపోయింది. గిడ్డంగి రెండో అంతస్తులో నీటిగొట్టాన్ని అమరుస్తున్న అగ్నిమాపకదళం మనిషి దానితో ఎగిరి క్రిందపడ్డాడు. భవనం గూడా కూలింది. ఆ మనిషికి ఒళ్ళంతా దెబ్బతగిలాయి. వెంటనే అతణ్ణి ఆస్పత్రిలో చేర్చారు.

ఈ సందర్భంలో ఇంకో ఆర్డరికి గూడా దెబ్బలు తగిలాయి.

ఈ గిడ్డంగి పై అంతస్తులో 10 మంది గల ఒక కుటుంబం వుంటోంది. అది కూలినప్పుడు వారందరు అందులో పాతుకుపోయారు. అంతా చనిపోయారు.

అగ్ని చెలరేగి ప్రక్క ఇళ్ళనిమీదకు

(2 వ పేజీ చూడుము)

స్వతంత్ర సింగపూర్ ప్రథమ మంత్రివర్గం

పదవీ ప్రమాణస్వీకారం

సింగపూర్, జూన్ 5: కామన్వెల్త్‌లో స్వతంత్రరాజ్యంగా అవతరించిన సింగపూర్‌కు ప్రథమ మంత్రివర్గం ఇవాళ పదవీప్రమాణం స్వీకరించింది.

ఈ మంత్రివర్గానికి నాయకుడు లీక్వాన్‌యూ.

నిన్నటివరకు ఈ ప్రాంతం బ్రిటిష్ గవర్నరుగావున్న సర్ విలియం గూడ్, యాంగ్‌డి పెర్త్యు యన్ నగర (పురవరాధీశ్వరుడు) అయినారు. సింగపూరు ప్రధాన న్యాయమూర్తి సర్ అలాన్ రోజ్ ఆయనచేత పదవీ స్వీకారం చేయించారు. ఇంకో ఆరు నెలల తర్వాత ఒక మలయా జాతీయుడికి ఈ పురవరాధీశ్వరత్వాన్ని ఇస్తారు. క్రమంగా ఈ దీవిలో పని చేస్తున్న బ్రిటిష్ ఉద్యోగస్తులంతా ఇళ్ళకు వెళ్ళిపోతారు. అయితే విదేశాంగ నీతి, రక్షణ వ్యవహారాలను మాత్రం బ్రిటనే చూస్తూ వుంటుంది.

పురవరాధీశ్వరత్వాన్ని, సర్ గూడ్ అటార్నీ జనరల్‌గా శ్రీ ఇ. పి. పాంక్స్ ఆర్థికశాఖ కార్యదర్శిగా ఇంకో ఇంగ్లీషువాడు వుంటూ వుండేవాళ్ళు. ఇప్పుడు వీళ్ళ స్థానంలో కొత్త మంత్రులు వస్తారు.

సర్ విలియం సింగపూర్‌లో బ్రిటిష్ హైకమిషనర్‌గా గూడా పని చేస్తారు. ఆ హైకమిషనర్ కార్యాలయం గూడా నేడు ఇక్కడ ప్రారంభమైంది.

సింగపూర్, జూన్ 4: సింగపూర్ శాసనసభ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన పీపుల్స్ ఏక్షన్ పార్టీకి చెందిన ఎనమండుగురు రాజకీయ నిర్బంధితులను ఈ వేళ విడుదల చేశారు. భద్రత దృష్ట్యా వారిని 1956, 1957 సంవత్సరాలనుంచి నిర్బంధంలో ఉంచడం జరిగినది.

రైతు స్వేచ్ఛనుహరించకుండా అధికోత్పత్తి సాధించే మార్గం

నాగపూర్ తీర్మానాలకు వ్యవసాయదార్ల సమాఖ్యవారి ప్రత్యామ్నాయ పథకం

మద్రాసు, జూన్ 4: కాంగ్రెసువారి నాగపూర్ తీర్మానమునకు ప్రత్యామ్నాయముగా ఒక పథకమును తయారుచేసి అఖిలభారత వ్యవసాయదార్ల సమాఖ్య

ఈ ప్రణాళికలో దేశ వ్యవసాయ పరిస్థితులను సమీక్షించటమేగాక ఆహార కొరతి నివారణకు, ధరల స్థిరీకరణకు సత్ వ్యాపారం లేకుండా వ్యవసాయోత్పత్తుల పంపిణీకి మార్గములను సూచించారు. హోటలు దాసప్రకాశ్‌లో జరిగిన సభకు మసానికి ఖదులు అధ్యక్షతవహించిన శ్రీ బి. రామచంద్రారెడ్డి పంటను అధికంచేసి స్వేచ్ఛను, సంక్షేమమును సమన్వయం చేయటం, స్వయం వృత్తులు నశింపుకాకుండా చూడటం అవసరమనీ చెప్పారు.

ఈ పథకంలో ఇంకా ఇలా వుంది: కాంగ్రెసు విధానాలకు ముఖ్యంగా రైతు బలి అవుతున్నాడు. ప్రణాళికా రచనా విధానం పూర్తిగా మారాలి. దృక్పథం, పంపిణీనుండి ఫలసాయం హెచ్చింపుకు భారీ పరిశ్రమల నుండి లఘు పరిశ్రమలవైపుకు మారాలి. గ్రామీణ ప్రజల ఆదాయమును అధికం చేయాలి (2) కమతాలను గిట్టుబాటు ప్రమాణంలోకి తీసుకొనిరావాలి. (3) అదనపు ఆదాయంవచ్చే మార్గాలు చూపించాలి.

ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన గ్రామీణ నాయకత్వం తలఎత్తుటకు వీలులేకుండా వుంది. పైన కొద్దిమంది నాయకులు వుంటేచాలదు. నాయకత్వం క్రింద నుంచి కట్టుకొనిరావాలి. దున్నేవాడుంటే ఎవరో గాంధీజీ చెప్పియున్నారు. సలహా సంపత్తిని చేకూర్చేవారు కూడా దున్నేవాడి క్రిందకు వస్తారని గాంధీజీ అన్నారు. సహకార సీద్యములవలన వ్యవసాయదారునికి స్వేచ్ఛసంపూర్ణంగా నశిస్తుంది. స్వయం వృత్తిదారుడైన రైతును, రైతు జీవనంతీరును పరిక్షించే పథకం అవసరం. సహకార వ్యవస్థలో రైతు ఎక్కువ కృషి చేస్తాడనుకోవటం పట్టి భ్రమ. 80 ఎకరాలు స్వంతానికి వుంచుకొనుటకు వీలుగా చట్టం వుండాలి. భూమివిభజనను పరిశ్రమలలో మజూరీలు లాభాలు, డివిడెండ్లను వీటిని సమీపపచేయటంతో ముడిపెట్టాలి లేకపోతే దేశానికి మోక్షంలేదు."

ఇండొనేషియాలో రాజకీయాలు

సైన్యాధ్యక్షుని హామీ

జకార్తా, జూన్ 4: ఇండొనేషియా రాజకీయ కార్యకలాపాలన్నీ నిషేధించడం జరిగినా పదాతి బలం ఇంకా ఏలాంటి చర్యలు కాని జరపదని సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హారిస్ నాసూషన్ హామీ ఇచ్చినట్లు అభిజ్ఞవర్గాల వారు ఈవేళ చెప్పారు.

ప్రపంచ పర్యటన సందర్భంలో ప్రస్తుతం జపాన్‌లో ఉన్న ఆగ్నేయదేశ డాక్టర్ సుకర్నో తాను తిరిగి వచ్చే పర్యంతం ఇంక ఏలాంటి కఠిన చర్యలు జరపవద్దని ఆదేశిస్తూ లాస్ ఏంజల్స్ నుంచి జనరల్ నాసుషన్‌కు సందేశం పంపినట్లు వచ్చిన వార్తలను విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ ఘనిస్ హర్సానో ఖండించారు.

ప్రస్తుత పరిస్థితి భయంకరమైనదేమీ కాదని సైన్యం ప్రభుత్వాధికారాన్ని వశపరచుకొనే అవకాశం లేదని ప్రధాని డాక్టర్ జువాండా ఈవేళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

రైతు స్వామ్యం వ్యక్తి స్వేచ్ఛ రక్షణకు

నూతన పార్టీ నిర్మాణం

అహమ్మదాబాద్‌లో తొలిమహాసభ

రంగా అధ్యక్షం: వి. పి. మీనన్, హెగ్డేలు కార్యదర్శులుగా ఏర్పాటు

మద్రాసు, జూన్ 4: విశాల దృక్పథంగల ఒక నూతన ప్రతిపక్షం ఏర్పాటుకు ఆగస్టు 1,2 తేదీలలో అహమ్మదాబాదులో మహాసభ జరుగనున్నది. అఖిలభారత వ్యవసాయదార్ల ఫెడరేషన్ యాజమాన్యమున శ్రీ సి. రాజగోపాలాచారి అధ్యక్షతను జరిగిన నాయకులసభలో ఇవ్వాళ ఈనిర్ణయం జరిగింది.

న్యూఢిల్లీలోనూ జరిగిన సభకు వచ్చినవారిలో సర్వశ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఎస్. నారాయణస్వామి ఖాసా సుబ్బారావు, పి. కె. సారంగపాణి మొదలియార్ బి. రామచంద్రారెడ్డి, యన్. జి. రంగా, టి. కె. దొరస్వామిఅయ్యర్, యం. ఎ. వెంకటరావు, వి. రాజగోపాలాచారి హెచ్. కొనుంగో, కె. ముత్తుస్వామి గౌండర్ రామచంద్ర, జె. ఆమిన్ చాదూభాయి యం. ఆమిన్ భాయిలాల్ భాయిపటేల్, యన్. వి. నాయుడు కృష్ణదేవరాయలు, వి. పి. మీనన్, ఆర్. యం. శేషాద్రి బి. వి. హనుమంతరావు, జి. ఎస్. సుబ్బరత్నం, [illegible] యం. ఆర్. మసానీ వున్నారు.

నాయకత్వం వహించి మహాసభను జరిపించవలసిందిగా సమావేశం శ్రీ యన్. జి. రంగాను కోరారు. సర్వశ్రీ వి.పి. మీనన్ కె. బి. జినరాజ్ హెగ్డేలను కార్యదర్శులుగను, శ్రీ బి. వి. నారాయణరెడ్డిని కార్యదర్శిగను ఏర్పాటుచేశారు. ఈపార్టీ 19 కేస్ కోర్సులోడే బెంగుళూరునుండి పని చేస్తుంది. పార్టీకి నామకరణం అహమ్మదాబాదు మహాసభలో జరుగుతుంది.

పార్టీ విధానాల స్వరూపంగూర్చి సభ్యులు కొన్ని నిర్ణయాలకు వచ్చారు. ఈ సందర్భమున వెల్లడించిన ఒక వివరణ పత్రంలో వ్యవసాయానికి సంబంధించి ఇల్లావుంది:

రైతు స్వామ్యం

రైతుస్వామ్యంకొనసాగించటం ద్వారానే అధికోత్పత్తి అవుతుంది. సోషలిజం ద్వారాకంటె సాంఘిక న్యాయము, సంక్షేమం సాధించటానికి ఇతర మార్గాలు వున్నాయని మా అభిప్రాయం. బలవంతం మీదగాని, ప్రభుత్వ వత్తిడితోగాని సాంఘిక న్యాయం తీసుకొని రావాలనేయత్నం సుతరాము మాకు ఇష్టంలేదు. [illegible] వాదం స్థానే ఆధ్యాత్మిక విలువలను ప్రతిపాదించుటకు జరిగే యత్నాలన్నింటిని మేము సమర్థిస్తాం. విద్యా విధానం భవవంతులు సమాజం తిరస్కరిస్తే తమ సంపదకు ధర్మకర్తలనే భావంతో వ్యవహరించే విధంగా వుండాలి. భూములు ఫాక్టరీల యందు మమకారం తగ్గించే ప్రభుత్వ చర్యలన్నింటినీ వ్యతిరేకిస్తాం.

వ్యవసాయం విషయంలో గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తం కాకుండా అధికోత్పత్తి జరగాలని మా ఉద్దేశ్యం. అందుకు వ్యవసాయ సేవా సంస్థలు వుండవచ్చును. పని చేయవచ్చును. కాని సంస్థల పరంగా సాగుపడి మాకు ఇష్టంలేదు.

[illegible] లోను పల్లెలోను ప్రజల జీవన ప్రమాణం పడిపోని విధంగా పన్నుల విధానం వుండాలి"

ఆస్తిపన్ను, వ్యాపారం ఉద్యోగాల విషయంలోనూ, పరిహారం విషయంలోనూ రాజ్యాంగంలో నిరతులను పాటించాలని 'స్టేట్ ఇజం' పనికిరాదనీ కూడా వివరణ పత్రంలో వుంది.

ఈ పత్రంలో స్థూలంగా వివరించిన పద్ధతులమీద ప్రతిపక్షం ఏర్పాటుకు పూనుకోవలచారు.

నాగపూర్‌లో కుంభవృష్టి

మద్రాసు హైదరాబాదు విమానాలకు ఆటంకం

నాగపూర్, జూన్ 5: ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాల నుంచి రాత్రిపూట ప్రయాణంచేసే విమానాలను మళ్ళీ యివాళగూడా హైదరాబాదు బీగంపేట విమానాశ్రయానికి మళ్ళించారు. నాగపూర్ సోనేగాం విమాన వాతావరణం సరిగా లేనందువల్ల ఇలా మళ్ళించవలసి వచ్చింది. నాగపూర్‌లో కుండపోతగా వర్షం కురుస్తున్నది.

చేతిపరిశ్రమల నాణ్యం అదుపుకు సంఘం

న్యూఢిల్లీ, జూన్ 4: దేశంలోని ప్రధానమైన చేతిపరిశ్రమలలో నాణ్యాన్ని అదుపుచేసే చర్యలు ప్రవేశపెట్టాలని అఖిలభారత చేతి పరిశ్రమల మండలి నిర్ణయించింది.

ఈ విషయమై వివరాలను తయారు చేయటానికి ఒకనిపుణుల సంఘాన్ని నియమించారు. నాణ్యాన్ని సూచించే పథకాలుఏ విధంగా పనిచేస్తున్నదీ గూడాయీ సంఘం సమీక్షిస్తుంది.

చక్కెర ఉత్పత్తిలో ఐదోవంతు సహకారఫ్యాక్టరీలలో తయారు

ద్వితీయ ప్రణాళిక అంతానికి సాధించదలచిన లక్ష్యం

న్యూఢిల్లీ, జూన్ 4: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరయ్యేనాటికి దేశంలో ఉత్పత్తయ్యే చక్కెర మొత్తంలో నూటికి 20 వంతులు సహకార విధానంలో తయారుచేస్తారు.

1957-58 లో చెఱకు గానుగాడే కాలంలో 14 సహకార చక్కెర ఫ్యాక్టరీలు, సుమారు 15 లక్షల టన్నుల (దేశంలో మిల్లులలో ఉత్పత్తి అవుతుందని అంచనా వేసిన మొత్తంలో నూటికి 7.5 వంతులు) చక్కెరను తయారు చేశాయి.

1961-వ సంవత్సరపు పరిశ్రమల చట్టం క్రింద మొదటి పంచవర్ష ప్రణాళికా ప్రారంభంనుండి 88 సహకార చక్కెర ఫాక్టరీలకు లైసెన్సులిచ్చారు: ఇందులో 21 ఫ్యాక్టరీలు చక్కెర ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిలో ఏడు ఫ్యాక్టరీలు యీ సంవత్సరంలోనే పని ప్రారంభించాయి. ఆరు ఫ్యాక్టరీలను ఇంకా నిర్మిస్తున్నారు.

తగినంత విదేశీద్రవ్యాన్ని వెచ్చించి, యీ ఫ్యాక్టరీలకు కావలసిన యంత్రసామగ్రిని చాలావరకు విదేశాలనుంచి దిగుమతి చేసుకోడం జరిగింది. తక్కిన సహకార చక్కెర ఫ్యాక్టరీలకు కావలిసిన యంత్రసామగ్రిని స్వదేశంలోని చక్కెర ఫ్యాక్టరీ యంత్రాల నిర్మాతలు ఉత్పత్తిచేస్తున్నారు. స్వదేశంలో లభ్యంకాని విడిభాగాలను మాత్రం వీరు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటారు.

ప్రస్తుత పరిస్థితుల్నిబట్టి చూస్తే 1960 చివరికి నాలుగు ఫ్యాక్టరీలకు కావాల్సిన యంత్రాలు, 1961 నాటికి ఏడు ఫ్యాక్టరీలకు కావాల్సిన యంత్రాలు బట్వాడా అవుతాయి.

చెఱకు పంట పండించే రైతులు సహకార పద్ధతిని చక్కెర ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడం దేశంలో ఇటీవల వచ్చిన ఒక కొత్త పరిణామం. ఈ ఫ్యాక్టరీల నిలా ప్రారంభించడంలో ముఖ్యోద్దేశం రైతులకే వాటిపై అధికారాన్ని, యాజమాన్యాన్నీ, అప్పగించడం, ప్రారంభి దశలలో యీ ఫ్యాక్టరీలకు కావలసిన మూలధనంలో కొంతి రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం మూలధనంలో కొంత మొత్తాన్ని చెల్లించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం వాటికి తోడ్పడుతుంది.





గంటల పంచాంగం

విశ్వావసు సంవత్సర వైశాఖ బహుళ అమావాస్య
1959 సం॥ జూన్ 6 శనివారం
శ్రీ అమావాస్య 17-28 రోహిణి 20-34
వర్జ్యం 11-37 ల 13-24 కు వర్జ్యం
రా 2-46 ల 4-22 కు.

జ్యేష్ఠ మాసము
శు॥ ప్రథమ జూన్ 7 ఆదివారం
బ॥ ప్రథమ 19 24 మృగశిర 23-8
వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఓడలేయవి యొనరించిన
పరవళ యుప్రియము తన మనంబున కగు దా
పొందంగ కవి సేయుటకై
వరాయజము పదమంధర్వపథములు తెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ వైశాఖ బహుళ అమావాస్య
శనివారం

గ్రంథాలయాలు

ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థ బలపడాలంటే దేశంలో విద్యావ్యాప్తి త్వరితగతిని కొనసాగేట్లు చూసుకోవడం ఎంతైనా అవసరం. దేశం మొత్తంమీద జనాభాలో ఐదో వంతు కైనా ఎవరి మాతృభాషలలో వారికి చదవడం, వ్రాయడం రాదంటే విద్యావ్యాప్తివిషయంలో ఎంత వెనుకబడి వున్నామో ఊహించవచ్చు. ఇది ఒకనాటిలో తొలగిపోయే సమస్య కాదు; నిర్ణీత కార్యక్రమం ప్రకారం పనిచేసి మనకు వున్న సమస్త సాధన సంపదనూ వినియోగించుకుంటేనే గాని, ఒకప్పటికైనా పరిష్కారం కాదు. కొత్త పాఠశాలల స్థాపనద్వారా బాలబాలికలు విద్యాభ్యాస సౌకర్యాలు ఎక్కువచేయడం ఎంత అవసరమో, తదితరపద్ధతులలో స్త్రీ పురుష వయోజనులలో విద్యావ్యాప్తి సాధించడంకూడా అంతే అవసరం. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలకు విశిష్ట స్థానం వున్నదనడంలో సందేహంలేదు. ప్రతి గ్రామానికీ ఒక పాఠశాల, ఒక తపాలా కార్యాలయం ఎంత ముఖ్యమో, ఒక గ్రంథాలయం కూడా అంతే అవసరం.

దేశంలో దాదాపు ఐదున్నర లక్షల గ్రామాలువుంటే, గ్రంథాలయాల మొత్తం సంఖ్య ఐదేళ్ల క్రితంవరకూ 32 వేలకు మించి వుండేది కాదు; వీటిలో అధికభాగం చిన్న గ్రంథాలయాలు. గత ఐదేళ్లలో కూడా వీటిసంఖ్య ఎన్నదగినంతగా పెరిగి వుండదు. దేశం స్వాతంత్ర్యం గాక ముందునుంచే కొందరు ప్రముఖులు చూపిన ప్రత్యేకశ్రద్ధ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం గ్రంథాలయోద్యమం కొంతవరకు విరివిగానే అభివృద్ధి చెందింది.

దేశం మొత్తంమీద ఈ ఉద్యమం అభివృద్ధి చెందే మార్గాలు అన్వేషించి తగిన సిఫార్సులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం బీహారు విద్యాశాఖ డైరెక్టర్ అధ్యక్షతను ఒక ప్రత్యేక సలహాసంఘాన్ని నియమించింది. సాంఘిక విద్యావ్యాప్తి కృషిలో గ్రంథాలయాలకు ప్రముఖస్థానం వున్నదనే విషయం ఈ సంఘంవారు గమనించారు. కొన్ని ముఖ్యమైన సిఫార్సులతో వీరు తమ నివేదికను ఇటీవలే భారత ప్రభుత్వానికి సమర్పించారు.

ప్రతి రాష్ట్రంలోనూ గ్రంథాలయ వ్యవస్థకు ప్రత్యేక డైరెక్టర్ వుండాలని, ప్రతి పంచాయతీకీ ఒక గ్రంథాలయం వుండితీరాలని, గ్రంథాలయాల అభివృద్ధికిఇరవైఐదేళ్ల ప్రణాళికనొకటి అమలుజరగాలనీ ఈ నివేదికలో సిఫార్సుచేశారు. దీనికయ్యే ఖర్చుకుగాను ఆస్తిపై విధించే పన్నులో రూపాయికి ఆరు నయాపైసల వంతున ప్రత్యేక సెస్సు విధించాలని కూడా ప్రతిపాదించారు. ప్రజల విద్యా సాంస్కృతిక అవసరాలను తీర్చనలసిన ఈ గ్రంథాలయాలలో బాలబాలికలకు, మహిళలకు ఉపయోగపడే ప్రత్యేక విభాగాలు వుండవలసిన అవసరాన్ని గుర్తించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సిఫార్సుల అమలువిషయమై ప్రత్యేకశ్రద్ధ వహించి, సమగ్ర గ్రంథాలయ శాసన నిర్మాణానికి పూనుకోగలవని ఆశిస్తున్నాము.

యన్. జి. ఓ.ల పట్ల ప్రభుత్వ విధానం

జంట నగరాల ఉద్యోగుల నిరసన

హైదరాబాదు, జూన్ 4: ఉద్యోగులను, వారిసంఘాలను కావాలని పట్టుదలతో ప్రభుత్వం అణచివేస్తోందనీ, ప్రమోషన్ల విషయంలో సమీపంలో పాల్గొనని ఉద్యోగులకు సౌకర్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం విచారకరమనీ జంటనగరాల ఉపాధ్యాయుల, యన్. జి. ఓ. ల సంఘాల తరగతి ఉద్యోగుల సంయుక్త సమావేశంలో గత మంగళవారంనాడు తీర్మానించారు.

ఉద్యోగులపట్ల పక్షపాతం చూపాలన్న విధానాన్ని ప్రభుత్వం అనుసరించడం విపరీతమనీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి విధానానికి స్థానంలేదనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ యన్. జి. ఓ.ల సంఘం నగరశాఖ అధ్యక్షుడు శ్రీ డి. గోపాలయ్య ఈ పథకం అధ్యక్షత వహించారు. నిరసనదినం జరపవలని దక్షిణ రాష్ట్రాల యన్.జి.ఓ.ల సమాఖ్య చేసిన నిర్ణయాన్ని అనుసరించి ఈ సమావేశం జరిగింది.

యన్. జి. ఓ. ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ రాష్ట్రం ఉద్యోగులకు దక్షిణాదిన అన్ని రాష్ట్రాల, ఉత్తరాదిన చాలా రాష్ట్రాల మద్దతు లభించిందని అన్నారు. దేశంలోని ఉద్యోగుల సంఘాలన్నీ తమ చేతనాలను, ఉద్యోగ నిబంధన సమస్యలను గురించి చర్చించేందుకు ఆగస్టు నెలలో అఖిలభారత సమావేశాన్ని యేర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడి చేశారు. చేతన నిర్ణాయక సంఘాన్ని ఏకైక వరించే అన్ని తరగతుల ఉద్యోగుల సంఘాలనూ ఉద్యమంలో చేరవలసిందని కోరనున్నట్లు కూడా ఆయన తెలిపారు.

ఉద్యోగులలో ఐదవంతు తమ నాయకత్వాన్ని అంగీకరించకపోయినా సంయుక్త కార్యాచరణ మండలికి కొత్త ఎన్నికలు జరుపుతామని శ్రీ పి. ధర్మారావు అన్నారు. రాష్ట్రాన్నే దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యను పరిష్కరించవలసిందని ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. పి. రాఘవాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ జి. లక్ష్మీనారాయణ, శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఈ మధ్య కేరళలో వేతనాలను సంస్కరించడం వల్ల వచ్చిన లోపాలను చిక్కులను తొలగించడంలో యన్. జి. ఓ.ల కనీస కోర్కెలను వెంటనే ఆమోదించవలసినదిగా కేరళ ప్రభుత్వాన్ని గోరుతూ మరో తీర్మానం చేశారు.

బుడాపెస్టుకు కృష్చేవ్ రాక

వియన్నా, జూన్ 4: సోవియెట్ ప్రధాని శ్రీ నికిత కృష్చేవ్ ఆస్ట్రియా రాజధాని తిరానానుంచి సోవియెట్ 'టి. యు. 104' జెట్ విమానంలో బుడాపెస్టు చేరుకొన్నారని హంగేరి వార్తా సంస్థ ఎమ్. టి. ఐ. ప్రకటించినది.

శ్రీ కృష్చేవ్ వెంట సోవియెట్ రక్షణశాఖ మంత్రి మార్షల్ రోడియన్ మాలినోవ్‌స్కీ, ఆల్బేనియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ హిస్నీ కోజో, ఆల్బేనియా రక్షణశాఖ మంత్రి ఉప ప్రధాని అయిన మేజర్ జనరల్ బీర్ బ్లుమూ, మాస్కోలోని అల్బేనియా రాయబారి శ్రీ సెస్తీనాసేకూడా ఉన్నారు.

బుడాపెస్టు విమానాశ్రయంలో హంగేరి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జానోస్ కాదర్, హంగేరి ప్రధాని శ్రీ ఫెరెంక్ మ్యూనిక్, ఇతర పార్టీ నాయకులు, ప్రభుత్వ నాయకులు సోవియెట్ ప్రధానికి స్వాగతమిచ్చారు.

దక్షిణాది వాణిజ్యసంఘాల ప్రాంతీయ మండలి

మధురై, జూన్ 4: దక్షిణాదివాణిజ్య సంఘాల ప్రాంతీయమండలి జులై 17, 18, 19 తేదీలలో మద్రాసులో జరుగుతుందని తెలుస్తోంది. 1957 లో బెంగుళూరులో జరిగిన సమావేశంలో ఈ మండలి ఏర్పడింది.

శ్రీ లంక అభివృద్ధికి దశవర్ష ప్రణాళిక

మిశ్రమ ఆర్థిక విధానంద్వారా సామ్యవాదసమాజస్థాపనకుకృషి

కొలంబో, జూన్ 4: శ్రీ లంకలో సామ్యవాద సరళి సమాజాన్ని స్థాపించేందుకు దశవర్ష ప్రణాళిక ఒకటి తయారయింది.

1959 నుంచి 1968 వరకూ ఈ పది సంవత్సరాలలో ఈ ప్రణాళిక అమలుపరచటానికి 1360 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని అంచనా వేశారు.

ఈ ప్రణాళిక ద్వారా సాధించదలచింది (1) ఇప్పుడు రూ 491/-లు అయిన తలసరి ఆదాయం 196 8 నాటికి రూ. 667/-లు అయేటట్టు చేయటం. (2) 14 లక్షలుమందికి ఉద్యోగావకాశాలు కలిగించటం (3) ఆహార ధాన్యాలకోసం అన్యదేశాలపై ఆధారపడివుండే పరిస్థితిని తొలగించుకొని, వ్యాపారపంటల ఎగుమతిపన్ల ఆదాయాన్ని పెంపొందించు కోవటము.

మొత్తం ఖర్చులో పరిశ్రమలు, విద్యుచ్ఛక్తికి 26.1% వ్యవసాయానికి 22.9% గృహావసతి, విద్య ఆరోగ్య రక్షణ మొదలైనవాటికి 25. 3% శాతా యించబడినవి.

మొత్తం పెట్టుబడి 1360 కోట్లలో 833 కోట్లు అంటే నూటికి 60 వంతుల పైచిలుకు ప్రభుత్వమే సమకూర్చుతుంది. ప్రయివేటు వ్యాపారస్థులు 440 కోట్లుచిల్లర సమకూర్చవలసివుంటుంది. సాధారణప్రజలు స్వయంసహాయంగా సమకూర్చవలసిందే రూ 88 కోట్ల పైచిలుకు.

సాధనసంపత్తి

ఈ పెట్టుబడినీ, ఖర్చునీ అంచనా వేయటంలో దేశంలో లభించే సాధన సంపత్తినే ప్రధానంగా పరిగణించారు. ఈ పదేండ్లలో ప్రభుత్వం చెల్లే మొత్తం పెట్టుబడిలో 78% ఇప్పటి పన్నులవల్ల వచ్చే ఆదాయంనుంచే తీసుకోవచ్చుననీ 17% మాత్రం ఋణాలు గ్రాంటుల ద్వారా పొందవచ్చుననీ స్థూలంగా అంచనావేశారు. మిగతా 10% కు అదనపు సాధనసంపత్తిని సమకూర్చుకోవాలి.

ప్రభుత్వ యాజమాన్యంలో వుండే పరిశ్రమలు: సిమెంటు, ఎరువులు, చక్కెర, ఉపపరిశ్రమలు, బట్టల మిల్లులు, పింగాణీ పరిశ్రమ, ప్లయివుడ్ చర్మ పరిశ్రమలు ఉప్పు, ఇటుకల, పెంకుల పరిశ్రమలు యంత్ర పరికరాలూ, సామగ్రి పరిశ్రమలు చమురు శుద్ధి, ఇనుము, ఉక్కు, రబ్బరు టైరుల తయారీ పరిశ్రమలు.

విదేశీయుల పెట్టుబడి ధారాళంగా లభించటానికి వీలుగా ఆర్థిక, ద్రవ్య విధానాలు రూపొందించటం అవసరమని ఈ ప్రణాళికను తయారు చేసిన జాతీయ ప్రణాళిక రచనామండలి అభిప్రాయపడింది.

పరిశ్రమలు శాంతియుతంగా నడిచేటందుకూ, పరిశ్రమల అభివృద్ధిలో కార్మికులు ఆసక్తి కలగచేసుకోనేందుకూ వీలుగా ఒక 'అభివృద్ధి సేవింగ్స్ బ్యాంకు' ఏర్పాటు చేయాలని మండలి సూచించింది. ఈ బ్యాంకులో వేసుకొనే చిన్నచిన్న మొత్తాలతో కార్మికులు పరిశ్రమలలో వాటాలు కొనుక్కొనేట్లు చేస్తే, వారుకూడా భాగస్వాములై పరిశ్రమల అభివృద్ధికి దోహదంచేసే అవకాశం ఏర్పడుతుందని మండలి అభిప్రాయం.

ఈ ప్రణాళికను ప్రభుత్వమూ, పార్లమెంటూ పరిశీలించి, ఆమోదించవలసి వుంది.

బొంబై కార్పొరేషన్ ఉద్యోగుల సమ్మె

బొంబాయి, జూన్ 4: బొంబాయి కార్పొరేషన్ గుమాస్తాలూ, తదితరులూ దాదాపు 8000 మంది నేటి వుదయం నుంచీ సమ్మె చేస్తున్నారు.

వీరు 31 కోర్కెలను కార్పొరేషన్‌కు అందజేసివున్నారు. వాటిపై చర్య ఏదీ తీసుకోబడనందున ఈ సమ్మె ప్రారంభమయింది.

కార్పొరేషన్ వీరి కోర్కెల వివరాన్ని త్వరలో సంతృప్తికరంగా పరిష్కరించక పోయినా, ఈ సమ్మెను భగ్నం చేయటానికి ప్రయత్నించనా కార్పొరేషన్ కార్మికులు 30000 మంది చేత సమ్మె చేయించటానికి మునిసిపల్ మజ్దూర్ యూనియన్ మేనేజింగ్ కమిటీ ఈ రాత్రి నిశ్చయించింది.

కార్పొరేషన్‌లో అధిక సంఖ్యాక పక్షమయిన సంయుక్త మహారాష్ట్ర సమితి సభ్యులు ఈనాయంకాలం సమావేశమై సమ్మె పరిస్థితిని చర్చించారు. బయటివారి సెలవరినైనా పరిష్కర్తగా నియమించటానికి సమ్మతించే అవకాశాన్ని గురుస్థాల సంఘానికి ఇంకా ఇవ్వటానికి నిశ్చయించారు.

మహబూబ్ నగర్‌లో మంచినీటి సౌకర్యం

మహబూబ్ నగర్, జూన్ 3: పట్టణంలో నీటి సరఫరా అభివృద్ధికి గాను భవనాలు, ప్రజారోగ్య ప్రధాన ఇంజనీరు తయారుచేసిన పథకమును పురపాలక సంఘం మే 27 తేదీ సమావేశంలో పరిశీలించారు. ఈ పథకమునకు రు. 5,27,900 లు ఖర్చు అవుతుందని అంచనా.

ఈ పథకానికి అయ్యే ఖర్చులో నాల్గవవంతును భరించటానికి పురపాలక సంఘంవారు అంగీకరించారు.

ఈ పథకం అమలు జరిగితే కొత్త చేటతో సహా పట్టణంలో మూడవ వంతు ప్రాంతానికి నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం గొట్టాలద్వారా నీటి సరఫరా 1931 లో ఏర్పడింది.

అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం అలీ ప్రతిపాదనపై పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. హనుమంతిరావు సభీమణి శ్రీమతి సరస్వతీదేవి మరణమునకు సంతాపం తెలుపుతూ తీర్మానంచేశారు.

(ఎ. పి. ఎస్.)

పంజాబులో ఇంధన వాయువు

జ్వాలాముఖి త్రవ్వకాలలో బయటపడిన ఉదంతం

చాండిఘర్, జూన్ 3: మూడో ప్రణాళిక ఆఖరుకు జిల్లాలో 100 టన్నుల నూనెను ఉత్పత్తి చెయ్యాలని కేంద్రమంత్రి శ్రీ మాలవియా నేడు విశదం చేశారు. ఇంతమాత్రం నూనె త్రవ్వుకోలేకపోతే జిల్లా దెబ్బతిని పోతుందని ఆయన అన్నారు.

పంజాబులో నూనె కోసం సాగుతున్న త్రవ్వకాలను గురించి, ఇంకా ఇతర త్రవ్వకాలను గురించి కూడా ఆయన ఈ సందర్భంలో మాట్లాడారు పంజాబులో జ్వాలాముఖి అనేచోట ఇంధనవాయువు, నూనె వున్నట్లు ఈ త్రవ్వకాల సందర్భంలో బయటపడినట్లు ఆయన తెలియజేశారు.

చింతలగూడాలో దొంగసారా వ్యాపారం

హైదరాబాదు, జూన్ 2: చింతలగూడా మండల కాంగ్రెసు సంఘంతమ ప్రాంతంలో 'గుడంబా' వ్యాపారాన్ని బంద్ చేయించేమిత్తం అబ్కారీ శాఖ కార్యాలయం పోలీసు శాఖాలు, గుడంబా దుకాణాలముందు సత్యాగ్రహం చేయాలని నిశ్చయించారు.

సత్యాగ్రహం ప్రారంభించుటకు అనుజ్ఞ ఇప్పించవలసిందిగా నగర కాంగ్రెసు సంఘాన్ని అర్థించారు.

చింతలగూడాలో బాహాటంగా వీధులలో దొంగసారాను అమ్ముతున్నట్లు గూడా మండల కాంగ్రెసు కార్యదర్శి అబ్కారీ మంత్రి దృష్టికి తీసుకొనివచ్చారు కూడా. దొంగసారా తయారీ విక్రయాలను నిరోధించవలసిన అబ్కారీశాఖ కార్యాలయం పోలీసు శాఖాలముందు మండల కాంగ్రెసు సత్యాగ్రహం చేయదలచినట్లు చెప్పారు.

రహస్యంగా గుడంబాను తయారు చేసే దూల్ పేట ప్రాంతంపై పోలీసులు, అబ్కారీశాఖ ఉద్యోగులతరచు దాడులు చేస్తూ వందలకొలది గాలనుల దొంగసారాను పట్టుకొని నాశనంచేస్తూ వున్నారు. దొంగసారా వ్యాపారస్థులను లను పోలీసు అరెస్టు కూడా చేసున్నారు. (ఎ. యస్. ఎస్)

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసుకు సహాయం

న్యూఢిల్లీ, జూన్ 4: దక్షిణాఫ్రికాలో జెర్మిడాలం సేరం ఆరోపింపబడిన వారి సహాయార్థం భారత జాతీయకాంగ్రెసు రూ 14000/-లు పంపింది.

పార్లాకిమిడి ప్రజకు ఒరిస్సా ప్రభుత్వ అన్యాయం

అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సంఘం ఆందోళన

హైదరాబాదు, జూన్ 4: పర్లాకిమిడి ప్రజలకు ఒరిస్సా ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సంఘం కార్యదర్శి తీవ్రఆందోళనను వ్యక్తం చేశారు. సరిహద్దు సంఘం గత నెల చివరివారంలో పర్లాకిమిడిలో శ్రీ పి. పి. సారథి అధ్యక్షతక్రింద జరిగింది.

ఈ సంఘం ప్రతినిధి ఇంకా ఇల్లా అన్నారు: "పర్లాకిమిడి తాలూకాను తెలుగు తెలియని ఒరియా ఉద్యోగులతో నింపివేస్తున్నారు. అందువల్ల సరిపాలనా సుస్థిరతకు అవసరమైన ప్రజలు పాలకులమధ్య సద్భావంలుప్తంగావుంది. సేర్ కేలా, ఖార్ స్వర్ ప్రాంతాలకు తాపేరొక్కర్యానుకోరుతున్నారో నానిని పర్లాకిమిడికి ఇవ్వవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సమస్యను సరిహద్దు సంఘం పరిశీలించటం చాలా అవసరం."

ఈ మధ్య శ్రీ సారథి ఒరిస్సా రాజధానిలో ముఖ్యమంత్రి డాక్టరు మహతాబ్‌ను, ఇతర నాయకులను కలుసుకొని పర్లాకిమిడి, తదితర ప్రాంతాలు గూర్చి చర్చించారు.

పర్లాకిమిడి విషయంలో ఒరిస్సా ప్రభుత్వ దృక్పథంతో సుముఖమైన మార్పు వచ్చిందనీ, వివిధరాష్ట్రాలమధ్య సరిహద్దు సమస్యల పరిష్కారమునకు అందరికీ వర్తించే విధానమును అంగీకరించుటకు డాక్టరు మహతాబ్ సంసిద్ధతయే అందుకు నిదర్శనం అనీ శ్రీ సారథి అన్నారు.

అన్ని సమస్యలను ఏకకాలంలో పరిశీలించేయడల ఒరిస్సాలోని తెలుగు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ లో కలపటానికి తమకు ఎల్లాంటి ఆక్షేపణలేదని డాక్టరు మహతాబ్ హామీ ఇచ్చినట్లు కూడా శ్రీ సారథి తెలియజేశారు.

అస్పత్రిలో గర్భవతి మృతి

తిరుచూరు, జూన్ 4: పడకున్‌చేరి ఆస్పత్రిలో నిన్న ఒక నర్సు ఒక మందుకు బదులు ఇంకొకమందు యిచ్చినందున గర్భవతి ఒకామె మృతి చెందినట్లు అధికారరీత్యా తెలిసింది. మరొకరోగి చాలా ప్రమాదపరిస్థితిలో ఉన్నదట.

ఇవ్వాళ ఆ నర్సును అరెస్టు చేశారు. దరిమిలాను జామీనుపై వదిలిపెట్టారు.

పాఠశాలల మేనేజర్ల ఉద్యమం అణచేందుకు ప్రత్యేక పోలీసులు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువేంద్రం, జూన్ 4: ప్రైవేటు స్కూలు మేనేజర్లు తలపెట్టిన పాఠశాలల మూసివేత ఉద్యమం మూలంగా, రాష్ట్రంలో ఆఘాయిత్య పరిస్థితి ఏదైనా తటస్థిస్తే, అవసరాన్నిబట్టి ఉపయోగించేందుకు వీలుగా ఒక ప్రత్యేక పోలీసుదళాన్ని సిద్ధం చేయాలని కేరళ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్, యిక్కడి పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, యీ పోలీసు దళంలోకి మనుష్యులను తీసుకోవటం, ఖచ్చితంగా యింకా ప్రారంభం కాలేదనీ, అయితే దినికోసం తగు చర్యలు తీసుకుంటున్నామనీ తెలియజేశారు.

ఈ ప్రత్యేక పోలీసు దళం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలా? అనే ప్రశ్నకు సమాధానంగా యీ విషయమై తొలుతకా కేంద్రానికి వ్రాయలేదన్నారు.

అత్యావసర పరిస్థితి ఏర్పడినప్పుడు, దానిని అణచు చేయటంకోసం ప్రత్యేకంగా పోలీసులను ఉద్యోగంలోకి తీసుకోటానికి రాష్ట్రపోలీసు చట్టంలో అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రి విశదం చేశారు.

ఏదైనా అవాంతర సంఘటన సంభవించే పక్షంలో, పోలీసు బందోబస్తు కావాలని రైల్వేలు, తంతి తపాలా శాఖలు కోరినమాట నిజమేనా? అని ఒక విలేఖరి ప్రశ్నించారు. పాఠశాలల మూసివేత ఉద్యమంమూలంగా ఏవైనా చిక్కులు సంభవిస్తాయేమో నన్న భయంతో, కొందరు మామూలు పద్ధతిలో తమను సహాయం అర్థించారని శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు. వారి ఆస్తిపాస్తులకు ఏవిధమైన భయమూ ఉండదనీ, సమస్త కార్యకలాపాలు యథాతథంగా కొనసాగేట్లు రక్షణ ఉంటుందనీ వారికి హామీ యిచ్చిఉన్నామన్నారు.

ఈ ప్రత్యేక పోలీసుదళం ఏర్పాటుకు కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ అభ్యంతరం తెలిపారన్న వార్తను ప్రస్తావించి, అత్యవసర పరిస్థితిని అణుపు చేయటానికి యీ చర్య ఉద్దేశించబడ్డదనీ, యిలాంటి అత్యవసర చర్యలు అవసరమని భావించినప్పుడల్లా యీ పనిని అన్ని ప్రభుత్వాలు చేస్తూనే ఉంటాయనీ, శ్రీ శంకర్ కు జ్ఞాపకం చేస్తున్నానని శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ చెప్పారు.

పోలీసు చట్టంలోని యీ నిబంధనల జోలికిపోకుండా ఉండటమే తమ అభిమతమనీ, యీ ఉద్యమ నాయకులు సదభిప్రాయానికి వస్తున్న సూచనలు కనిపించటంతోనే యీ చర్యనుంచి విరమిస్తామనీ గూడా శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు.

నేరారోపణపత్రం

నేరారోపణపత్రం ఆధారంగా, ఆందోళన ఉద్యమాన్ని ప్రారంభించదలచిన ప్రదేశ్ కాంగ్రెసు, పి. యస్. పి. ఆ నిర్ణయాన్ని ఉదహరించి ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు: ఈ నేరారోపణ పత్రాలంటున్నవాటినిపుర స్కరించుకుని, కాంగ్రెసు యింకా యితర ప్రతిపక్షాలు, రాజకీయవుద్యమం కొనసాగించినారేతే, వారిపై ఎవరూ తిగాదాపడే విల్లేగు. మామటుకు మేము ఆ నేరారోపణపత్రం ఏమిటో బయటికి రాగానే అందులో పేర్కొన్న విషయాలకు అన్నిటికీ ఖచ్చితంగా సమాధానం ఇస్తాము.

ఇప్పుడు మళ్ళీ వోటర్ల దగ్గిరికి పోమ్మంటే మాత్రం పోము. ఆ పనికి అసలు యిప్పుడు రానేరాదు. ఈ విషయమై రాజ్యాంగంలో చెప్పిన పరిస్థితులేవీ యిక్కడి యిప్పుడు లేవు.

కాంగ్రెస్ ఉద్యమాన్ని హర్తాళ్‌లో ప్రారంభించవలసివచ్చినట్లు తెలుస్తున్నది. ఇప్పటికే తీవ్రంగావున్న రాష్ట్రపరిస్థితిని, యీ హర్తాళ్లకు కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మరికొన్ని రెచ్చగొడుతుందని, కేరళ రాజకీయస్వభావం ఎరిగివున్నవారు ఎవరైనప్పటికి అంగీకరిస్తారు. ప్రస్తుత పరిస్థితులలో, శాంతియుతంగాను, రాజ్యాంగబద్ధంగాను, హర్తాళును కొనసాగించదలచటం చాలా కష్టం."

కాంగ్రెసే సమాధానం చెప్పుకోవలసి ఉంది

పైగా జిల్లాలోని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు స్వయంగా కాంగ్రెసే సమాధానం చెప్పుకోవలసిఉంది. బహిరంగసభలు, ప్రదర్శనలు, ఎన్నికపోత్తులు మొదలైన చర్యలద్వారా, కేవలం శాంతియుతంగాను, రాజ్యాంగబద్ధంగాను, యీ పని యావత్తూ జరిగితే, కేరళలో శాంతి సుస్థిరంగానే ఉంటుంది. ఒక చెంప పాఠశాలలమూసివేత ఉద్యమంవారు, కేవలం కులతత్వాలు, దౌర్జన్య చర్యల్లాటి మొరటు పద్ధతులలో స్వంతంగా ఒక ఉద్యమాన్ని కట్టుకొని రావటానికి యత్నిస్తూ ఉండగా, కాంగ్రెసువారు హర్తాళ్ లాంటి పద్ధతులకు దిగటం, యితర రాష్ట్రాల్లో, యితర పార్టీలు చేయటానికి అనుమతించని పనిని తొలు చేస్తున్నదన్నమాట." అని శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ అన్నారు.

ఈ ప్రత్యేక పోలీసు దళంలో ఒక్క కమ్యూనిస్టులను మాత్రమే తీసుకుంటున్నారన్న ప్రకటన, అతి హీనాతిహీనమైన ఆరోపణ అనీ, రాష్ట్రంలో శాంతి భద్రతలరక్షణకు సహాయపడటానికి సిద్ధంగా ఉన్న పౌరులనుంచి, బాధ్యతగల పోలీసు అధికారులు, యీ పోలీసుదళాన్ని ఎన్నికచేస్తారనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

నెహ్రూతో కమ్యూనిస్టు నాయకుల చర్చలు

ఉదకమండలం, జూన్ 4: శ్రీ ఏ. కె. గోపాలన్ నాయకత్వంలో పార్లమెంటులోని 13 మంది కమ్యూనిస్టుసభ్యులు యీ సాయంత్రం, రాజభవనంవద్ద ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని కేరళలో "అతిశీఘ్రంగా దిగనాన్లిల్లుతున్న తీవ్రరాజకీయ పరిస్థితి"నిగురించి వివరించారు.

శ్రీ గోపాలన్, తరువాత విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూతో తాము జరిపినగోష్ఠి సంతృప్తికరంగానే సాగిందనీ, పరిస్థితియొక్క తీవ్రతను ప్రధాని అవగతం చేసుకున్నట్లే కనిపించారనీ అన్నారు.

బొంబాయిలో ప్రేలుడు ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

పోతూ వుండగానే, ఆ ఇళ్లలో వాస్తుదారుపు 100 మంది-బయటికి వచ్చేశారు.

కూలిన ఇంటిక్రింద 11 శవాలు కన్పించాయి. వాటిని బయటికి తీశారు. ఇంకా కొందరు శిథిలాల్లో కూరుకుపోయి ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ఒక అమ్మాయి బ్రతికి వుంది. ప్రమాదకరమైన స్థితిలో వుంది. ఆ బిడ్డను వెంటనే ఆస్పత్రికి పంపించారు.

ఆబిడకు ఒక బిడ్డకూడా వుంది. కాని ఆ బిడ్డమాత్రం కన్పించలేదు..

ఇక్కడ జరిగిన ఈ ప్రేలుడువల్ల చుట్టుప్రక్కల చాలా ఇళ్ళు తలుపులు, కిటికీలు ఎగిరి పోయినాయి. వీధులన్నీ అడ్డపు పెంకులతో, ఇంకా ఇతర సామగ్రితో నిండిపోయినాయి.

ప్రక్కనే ఎనుమలి-దిగుమతి వ్యాపారం కార్యాలయం వుంది. దానికి ఉక్కు తలుపులతో ద్వారబంధాలు వున్నాయి. ఈ ప్రేలుడుకు అవి పూడిపడ్డాయి. పడిపోయిన ఇనుప కొయ్యసామాన్లతో కట్టినవి. ఇంకా తగులబడుతూనే ఉన్నాయి.

ప్రేలుడుకు గురియైన భవనం నుంచి బయట పడడానికి నాలుగో అంతస్థులోని ఒక కుటుంబం చేసిన ప్రయత్నాన్ని ఈ మేడ రెండవ అంతస్థులో ఉన్న ఒకరు అగ్నిమాపక దళానికి వివరించారు. కాని ఈ కుటుంబంలోని వారంతా దనిపోయారనే తెలుస్తోంది.

ఈకుటుంబంలో సుమారు పన్నెండు మంది ఉన్నారు. మేడమెట్లపై నిప్పు అంటుకోవడం చూసి, రక్షితి ప్రదేశానికి పోవాలని ఈ కుటుంబం ప్రయత్నించింది. నాలుగో అంతస్థునుంచి ఒక పద్దాన్ని ప్రేలుడీసి, దాని ద్వారా ముందు ఒక శిశువును క్రిందికి నెంపాగు. మరోవ్యక్తిని కూడా యీ విధముగా దింపుతూండగా మెద్దు ప్రేలుడు జరిగింది ఈ ప్రేలుడు జరగడంతో ఆ కుటుంబమంతా ఏమయిందో తెలియలేదు.

ఈ భవనానికి ప్రక్కనే ఉన్న మేడలో కాపురంఉన్న ఒక యువకుడు ఈ విధంగా చెప్పాడు:

"ఒంటిగంటకు నేను పిండివంగానే ఉన్నాను. పుస్తకం చదివి నిద్రపుకుంటున్నాను. అగ్నిమాపక దళం కాయిలు విసరంతో, బయటికి వచ్చాను. ఎక్కడ ఏం జరుగుతుందో అనేలంకోసంతో వచ్చాను. ప్రక్కనే ఉన్న భవనంనుంచి పొగ దట్టంగా వస్తోంది. ఈ పొగలో నేను చిక్కుపడిపోయాను. ఆ పొగలోనే ఇంటిలోనికి పరుగెత్తుతూ జెళ్ళి నా భార్యను, పొదగుడిని తేలేసాను. అప్పుడు నాలల్లి మరో గదిలో మెట్లు దిగుతోంది. జాగ్రత్తగా ఉండమని అమెతో చెప్పడానికి వెళ్ళేసరికి పెద్ద ప్రేలుడు వినబడింది. ఆ ప్రేలుడుకు భవనం కిటికీల అద్దాలన్నీ ముక్కలయిపోయాయి. నా తల్లి సుమారు పది అడుగుల దూరంలో పడిపోయింది.

ఆమెకు చికిత్సచేశాడు. ఇప్పుడు కులాసాగానే ఉన్నట్టు తెలిసింది.

ఈ ప్రేలుడుకు, ఆ ప్రక్కనేవున్న ప్రసూతి అస్పత్రిలో, నిద్రావస్థలో వున్న రోగులు అదరిపడిలేచారు. వారికి ఏమి జరుగుతుందో అవగాహనలగలేదు. కాని ఆ ప్రాంతంలోని భవనం తాలూకు పెంపుడుకుక్కలు లేచిపోయింది. ఆప్రతిలోని గాజ

హైడంజా

మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

DGC-12-TG

క స్తూ రి

ప్రత్యేక ఆకర్షణ గల పరిమళద్రవ్యము

జేబురుమాలులో ప్రతినిత్యంవాడుటకు పనందైన పరిమళద్రవ్యము

బెంగాల్ కెమికల్

కలకత్తా : బొంబాయి : కాన్పూరు.

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు : మెసర్సు ఆర్.ఎల్. గౌండర్ & కం॥ 59, బందరు వీధి, మద్రాసు-1.

ఆంధ్రప్రదేశుకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ, కమ్మరవీధి, విజయవాడ-1 & విజయనగరం.



మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నెం. 369/59.

వాది: సైద్ ఖాదర్.

ప్రతివాది: బాలకృష్ణరావు, రాబర్ట్సన్ పేట, మచిలీపట్నం.

ఖర్చులతో, రు 100-50 రాబట్టుకొన దాఖలుచేసిన పై దావా 25-6-59 ఉ॥ 10-45 కి నీవు హాజరగుటకు, ఆఖరు తీర్మానమునకు, వాయిదా వేయబడినదని యీ నోటీసు ద్వారా తెలుపబడినది.

జి. రామచంద్రన్, ఎస్. కే. దామోదరం, పి. శేషయ్య, వాది అడ్వకేట్లు.



ప్రపంచప్రసిద్ధమైన 2 సంలల పూలీగల పట్టుయంత్రములు

ఫామిలీ, టైలర్స్, టైలర్.

నమూనాలలో లభించును.

JUPITER SEWING MACHINE Co,
282, Sardar Patel Road, Bombay-4.
తంతి "GORDIA"

"JK" మరియు "SWASTIK" పట్టు యంత్రముల విడి భాగములనేయెల్లప్పుడు అడిగి తీసికొనండి. మాప్రతినిధులు లేనిచోట యేజంట్లు కావలెను.

ప్రకటన

తేదీ 10-6-59 సాయంకాలం 4 గంటలవరకు యీదిగువ వస్తువులు సరఫరా చేయుటకు ఆఫీసువద్ద సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే తేదీన సా॥ 5 గంటలకు కవర్లు చిప్పి టెండర్లు పరిశీలించబడును.

గ్రూపు నెం.	వివరములు	డిపాజిట్లు రూ.
(1)	సిమెంటు తూములు 2', 1½', 1'	50-00
(2)	పాయిఖానా బండి — 1 డ్రమ్ములు — 2 బకెట్లు — 2	25-00
(3)	1959-60 లో ఆఫీసుకు వలయు స్టేషనరీ	25-00
(4)	59-60 లో వీధి లైట్లకు కరెంటు సరఫరాచేయుట	10-00

మరా - పై వస్తువులన్నియు నంబూరు పంచాయతి ఆఫీసుకు చెర్చుటకు టెండర్లు పెట్టవలయును. ఇతర వివరములు ఆఫీసునుండి తెలుసుకొనవలయును.

నంబూరు
30-5-59 } (సం) కె. వెంకటచలం, కార్యనిర్వహణాధికారి.

ప్రకటన

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు ఈ క్రింద వారికి ఆయా ఊళ్లలో న్యూస్ ఏజంటులుగా నియమించితిమి.

ఊరు	జిల్లా	పేరు
పర్లాకిమిడి	గంజాం	శ్రీ ఎమ్. రమణయ్య
పెద్దాపురం	తూ. గో.	శ్రీ ఎమ్. వెంకటరావు
రాయచూర్	—	శ్రీ బి. జి. సింగ్ ఠాకూర్

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆదవాని డి॥ ముం॥ కోర్టులో
O. S. 102/58 EP 89/59.
C. రామచంద్రరాజు—వాది
H. నరశింహ్యయ్యకెట్టి వగైరా ప్రతివాదులు

వేలం నోటీసు

పై నంబరులో కోర్టువారు 25-6-59 తేదీన ప్రతివాదులయొక్క మెడ్యూలు ఆస్తిని వేలం వేయుదురు. కావలసిన వారు వేలంఇస్తిహారు షర్తులకు లోబడి సవాలుచేయవచ్చును. మెడ్యూలు:-ఆదవాని మునిసిపాలిటీలో XX వార్డు 343/1 తలవాకిలినంబరుగల మళిగె. తూ॥ ప్రతివాదుల మరివక మళిగె. పడ॥ జైలు రస్తా; ఉ॥ జైలు. దక్షి॥ ప్రతివాదుల మరివక మళిగె. పశ్చిమం దిశాన పలకలు వేయు వాకిలిన్ని, వుత్తరం చిన్న తిలవారంగల మళిగె. తూ॥ పొ॥ 13 అడుగులు వుత్తర దక్షిణ 34 అడుగులు.

ఎస్. నరసింగరావు, వాది వకీలు.

శ్రీకాకుళం, డిస్ట్రిక్టు మున్సిఫు కోర్టులో
S. C. 589/58.

వాది-పి. వి. చెన్నారెడ్డి

ప్రతివాదులు-1. కె. ఆర్. కృష్ణన్
2. ఎల్. సి. జోసెఫ్.

పై దావా(రూ. 200-లున్నూ ఖర్చులు) తేదీ 26-6-59 కి వాయిదాపడి వున్నది. ఆనాడు, మొదటి ప్రతివాది, అక్షేప పణలు తెలియపరచనిచో డిక్రి జారి చేయబడును.

ఎమ్. బి. ఎస్. ప్రసాదరావు, అడ్వకేటు.

నావలెను

శ్రీ వెల్లంకి వెంకటప్పయ్య హైస్కూలు, తాడికొండ, గుంటూరు జిల్లా

ఇద్దరు జూనియర్ తెలుగుపండితుల ఉద్యోగములకై జూన్ 11-వ తేదీలోగా కరస్పాండెంటుగారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. గుంటూరు డి. ఇ. ఓ. గారికికూడా కాపీ పంపవలెను. అనుభవములను బట్టి వేతనములు జూన్ 17-వ తేదీ 12 గంటలకు ఇంటర్వ్యూ.

విద్వాన్ గోగినేని కనకయ్య, కరస్పాండెంటు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా కాకుమాను పంచాయతి ఏరియాలో యీ దిగువ పనులు చేయుటకు 16-6-1959 తేది సాయంత్రము 4 గంటల వరకు సదరు పంచాయతి ప్రెసిడెంటుగారిచేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని సీలు వేసిన టెండర్లు తీసుకొనబడి అదే దినము సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. డిపాజిట్ లేని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర విషయములు యీ ఆఫీసు పనిచేయు కౌలములలో తెలుసుకొనవచ్చును.

వివరములు: 1. మట్టిరోడ్లు వేయుట, 8 చేరు చేయుట-
ఎస్టిమేటు: రు. 2055/-
చెల్లించవలసిన డిపాజిట్: రు. 100/-
వివరములు: 2. అన్ని బజార్లకు పైడ్ కాల్వలు త్రవ్వుట-
ఎస్టిమేటు: రు. 1000/-
చెల్లించవలసిన డిపాజిట్ రు. 50/-
వివరములు: 3. చెరువు కాల్వలు రిపేరు చేయుట-
ఎస్టిమేటు: రు. 830/-
చెల్లించవలసిన డిపాజిట్: రు. 45/-

(సం) నల్లమోతు రత్నయ్య, ప్రెసిడెంటు.
